సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్ .బి .ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్ :91 22 2266 0502/ ఫ్యాక్స్ :91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

తేదీ: ఏప్రిల్ 30, 2021

**ది నీడ్స్ ఆఫ్ లైఫ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ముంబై - బ్యాంకింగ్ నియంత్రణ చట్టం,1949 సెక్షన్ 35 A (సెక్షన్ 56 తో కలిపి) క్రింద నిర్దేశాలు - గడువు పొడిగింపు**

భారతీయ రిజర్వు బ్యాంకు, అక్టోబర్ 26, 2018 తేదీ నాటి ఆదేశం DCBS.CO.BSD-I/D-3/12.22.163/2018-19 ద్వారా ది నీడ్స్ ఆఫ్ లైఫ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ముంబై ను, అక్టోబర్ 29, 2018 పని ముగింపు వేళల నుండి ఆరు మాసాలపాటు నిర్దేశాల క్రింద ఉంచింది. ఆ నిర్దేశాల గడువు, తదుపరి ఆదేశాల ద్వారా ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ చివరిసారి ఏప్రిల్ 30, 2021 వరకు పొడిగించబడింది.

2. బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A (1) క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, పైన ఉటంకించిన ఆదేశాలు అక్టోబర్ 31, 2021 తేదీవరకు, ఏప్రిల్ 26, 2021 తేదీ నాటి తమ ఆదేశం DOR.MON/నం.D-6/12.22.160/2021-22 ద్వారా సమీక్షకు లోబడి, అమలులో ఉంటాయని భారతీయ రిజర్వు బ్యాంకు తెలియజేస్తుంది.

3. పైన తెలిపిన నిర్దేశాలలోని ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పు లేదు. కాలపరిమితి పెంచుతూ, ఏప్రిల్ 26, 2021 తేదీన జారీచేసిన ఆదేశాల ప్రతి, బ్యాంకు ఆవరణలో, ప్రజల సమాచారార్ధం ప్రదర్శించబడినది.

4. పైన తెలిపిన కాలపరిమితి పొడిగింపు మరియు / లేక మార్పులు చేసినంతమాత్రాన, బ్యాంకు యొక్క ఆర్థిక పరిస్థితి బాగా మెరుగుపడిందని భారతీయ రిజర్వు బ్యాంకు సంతృప్తి చెందినట్లుగా, ఏ మాత్రమూ భావించరాదు.

**(యోగేశ్ దయాల్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2021-2022/136**